నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## సైబర్ క్రైమ్ ఇండెక్స్

ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా సైబర్ నేరాలు, మోసాలు జరుగుతున్న దేశాల్లో భారత్ 10వ స్థానంలో నిలిచింది. 'వరల్డ్ సైబర్ క్రైమ్ ఇండెక్స్'ను ఏప్రిల్ 11న విడుదల చేశారు. దీనిలో మొత్తం 100 దేశాలకు ర్యాంకులు కేటాయించగా రష్యా మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో ఉక్రెయిన్ (2), చైనా (3), అమెరికా (4), నైజీరియా (5), రొమేనియా (6), ఉత్తర కొరియా (7) ఉన్నాయి. బ్రిటన్, బ్రెజిల్‌కు 8, 9 స్థానాలు వచ్చాయి.

nipuna
Every Wednesday Free Supplement
07.
29 మే 2024
పేజీలు 8

# 1949లో ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధిగా ఎవరు ఉన్నారు?

## తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతరణ

1. **జేఎన్ చౌదరి పాలనా సంస్కరణల్లో అంశం కానిది?**
1) నిజాం సొంత ఆస్తిగా పరిగణించే సర్ఫేఖాస్, హాలిసిక్కా కరెన్సీ రద్దు
2) హైదరాబాద్ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు శుక్రవారానికి బదులు ఆదివారం సెలవు ప్రకటించడం
3) జాగీర్‌దారీ వ్యవస్థ రద్దు
4) పురాతత్వ శాఖ రద్దు

2. **స్టేట్‌మెంట్స్**
ఎ. జేఎన్ చౌదరి పాలనా కాలంలో ప్రజల వద్దకు పాలన అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించారు
బి. జేఎన్ చౌదరి కాలంలో ఫసలీ నెలలు రద్దయి వాటి స్థానంలో ఇంగ్లిష్ నెలలు వాడుకలోకి వచ్చాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

3. **జతపర్చండి (జేఎన్ చౌదరి పాలన)**

| అంశం | పేరు |
|---|---|
| ఎ. తాలూక్దార్ | 1. డిప్యూటీ సివిల్ అడ్మినిస్ట్రేటర్ |
| బి. దువ్వం తాలూక్దార్ | 2. సివిల్ అడ్మినిస్ట్రేటర్ |
| సి. అత్యున్నతాధికారి | 3. అసిస్టెంట్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ |
| డి. తహసీల్దార్ | 4. చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ |

**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ-4, బి-1, సి-3, డి-2
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-3, బి-2, సి-4, డి-1

4. **ఏ కమిటీ నివేదిక ఆధారంగా జేఎన్ చౌదరిని తొలగించి అతని స్థానంలో ఎంకే వెల్లోడిని హైదరాబాద్ రాష్ట్ర పాలకుడిగా నియమించారు?**
1) పండిట్ మహోపాధ్యాయ కమిటీ
2) పండిట్ నారాయణరావు కమిటీ
3) పండిట్ శంకర్‌నారాయణ్ కమిటీ
4) పండిట్ సుందర్‌లాల్ కమిటీ

5. **వెల్లోడి పౌర పాలన కొనసాగిన కాలం?**
1) 1950, జనవరి 1 నుంచి 1952, జనవరి 31 వరకు
2) 1950, జనవరి 1 నుంచి 1952, డిసెంబర్ 31 వరకు
3) 1950, జనవరి 1 నుంచి 1952, మార్చి 31 వరకు
4) 1950, జనవరి 1 నుంచి 1952, జూలై 31 వరకు

6. **స్టేట్‌మెంట్స్**
ఎ. వెల్లోడి పౌర పాలన కాలంలో స్వామి రామానంద తీర్థ, మర్రి చెన్నారెడ్డి, కొండా వెంకట రంగారెడ్డి పార్లమెంటుకు నామినేట్ అయ్యారు
బి. జేఎన్ చౌదరి మిలిటరీ పాలన కాలంలో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ రాష్ట్ర రాజ్‌ప్రముఖ్‌గా నియమితులయ్యాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బిసరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

7. **హైదరాబాద్ రాష్ట్రంలో పౌరప్రభుత్వం ఏర్పడి నిజాం కాన్‌స్టిట్యూషనల్ నీడ్‌గా ఉన్నాడని ప్రకటించిన ఐక్యరాజ్యసమితి (1949)లో భారత ప్రతినిధి?**
1) రామస్వామి నాయకర్
2) రామస్వామి మొదలియార్
3) రామస్వామి చెట్టియార్
4) రామస్వామి ముత్తుస్వామి

8. **హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా 1952 నుంచి 1956 వరకు పనిచేసిన బూర్గుల రామకృష్ణారావు ఏ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు?**
1) మహబూబ్‌నగర్ 2) నారాయణ్‌పేట
3) నాగర్‌కర్నూలు 4) షాద్‌నగర్

9. **జతపర్చండి?**

| మంత్రి పేరు | మంత్రిత్వ శాఖ |
|---|---|
| ఎ. కేవీ రంగారెడ్డి | 1. వాణిజ్యం, పరిశ్రమల శాఖ |
| బి. మర్రి చెన్నారెడ్డి | 2. వ్యవసాయం, పౌరసరఫరాలు |
| సి. వినాయకరావు విద్యాలంకార్ | 3. ఎక్సైజ్, అటవీ సంపద |
| డి. నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ | 4. ప్రజారోగ్యం |

1) ఎ-1, బి-4, సి-3, డి-2
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-2, బి-3, సి-4, డి-1

10. **హైదరాబాద్ రాజ్యంలో 1950లో ఏర్పాటు చేసిన గోర్వాలా కమిటీ ఏ అంశానికి సంబంధించింది?**
1) హైదరాబాద్ రాజ్యంలో శాంతిభద్రతల సమస్య పరిష్కారం
2) హైదరాబాద్ రాజ్యంలో ఆర్థిక పరిస్థితిని సరిదిద్దడం
3) హైదరాబాద్ రాజ్యంలో వ్యవసాయ సంస్కరణల అమలు
4) హైదరాబాద్ రాజ్యంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ

11. **హైదరాబాద్ రాజ్యంలో కమ్యూనిస్టుల ప్రభావాన్ని తగ్గించడానికి జేఎన్ చౌదరి మిలిటరీ ప్రభుత్వం జాగీర్‌దారీ వ్యవస్థను ఎప్పుడు రద్దు చేసింది?**
1) 1949, ఆగస్టు 15
2) 1949, జూలై 31
3) 1949, సెప్టెంబర్ 30
4) 1949, జూన్ 30

12. **స్టేట్‌మెంట్స్**
ఎ. 1951, ఏప్రిల్ 18న పోచంపల్లిలో వెదిరె రామచంద్రారెడ్డి 100 ఎకరాల భూమిని దానం చేయడంతో ఆచార్య వినోబా భావే నేతృత్వంలో భూదానోద్యమం ప్రారంభమైంది
బి. ఆచార్య వినోబా భావే 1951లో వార్ధా నుంచి 300 మైళ్లు కాలినడకన హైదరాబాద్ చేరుకుని సర్వోదయ సమావేశానికి హాజరయ్యాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైని

13. **ఆంధ్రా గో బ్యాక్ – ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ నినాదాలతో ముల్కీ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం?**
1) 1950 2) 1951
3) 1952 4) 1953

14. **హైదరాబాద్ కౌలుదారీ–వ్యవసాయ భూముల (సవరణ) చట్టం–1954లో అంశం కానిది?**



1) ప్రతి కుటుంబం తన వ్యవసాయ ఖర్చులు పోను కనీసం రూ.800 పొందడానికి వీలు కల్పించే భూమిని కలిగి ఉండవచ్చు
2) ఒక కుటుంబ కమతంలో 1/3వ భాగాన్ని మౌలిక కమతంగా గుర్తిస్తారు
3) ప్రస్తుతం భూమిని కలిగి ఉన్నవారు భవిష్యత్తులో తమ కుటుంబ కమతం పరిమితికి మూడు రెట్లకు మించి భూమిని కలిగి ఉండటానికి వీలు లేదు
4) భూ యజమానులు మాత్రమే భూమిపై సంపూర్ణ హక్కలను కలిగి ఉంటారు. కౌలుదార్లకు సంబంధించి ఈ చట్టంలో ఎలాంటి ప్రత్యేక రక్షణ యంత్రాంగాన్ని పేర్కొనలేదు

15. **సిటీ కాలేజీ సంఘటన నేపథ్యంలో జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 1952, సెప్టెంబర్ 3
2) 1952, సెప్టెంబర్ 4
3) 1952, సెప్టెంబర్ 5
4) 1952, సెప్టెంబర్ 6

16. **ఆంధ్ర రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 1918 2) 1919
3) 1920 4) 1921

17. **ఆంధ్రమహాసభ మొదటి సమావేశం 1913లో ఎక్కడ జరిగింది?**
1) కాకినాడ 2) బాపట్ల
3) విజయవాడ 4) కర్నూలు

18. **విశాలాంధ్ర మహాసభను 1948లో స్థాపించినవారు?**
1) పుచ్చలపల్లి సుందరయ్య
2) అయ్యదేవర కాళేశ్వరరావు
3) గౌతు లచ్చన్న
4) అల్లూరి సత్యనారాయణ రాజు

19. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 1921లో కాంగ్రెస్ వ్యవస్థను భాషా ప్రాతిపదికన వ్యవస్థీకరించింది
బి. 1928లో రూపొందించిన నెహ్రూ నివేదిక రాష్ట్రాల పునర్విభజనకు భాషా ప్రాతిపదికను గుర్తించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

20. **ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 1951, ఆగస్టు 15న ఆమరణ నిరాహార దీక్ష మొదలుపెట్టి 35 రోజులు కొనసాగించిన స్వామి సీతారాం దీక్షను విరమింపజేసింది ఎవరు?**
1) పట్టాభి సీతారామయ్య
2) బెజవాడ గోపాలరెడ్డి
3) గౌతు లచ్చన్న
4) ఆచార్య వినోబా భావే

21. **ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించిన కాలం?**
1) 1952, అక్టోబర్ 19 నుంచి 1952, డిసెంబర్ 15 వరకు
2) 1952, అక్టోబర్ 20 నుంచి 1952, డిసెంబర్ 16 వరకు
3) 1952, నవంబర్ 19 నుంచి 1952, డిసెంబర్ 30 వరకు
4) 1952, జూలై 19 నుంచి 1952, అక్టోబర్ 15 వరకు

22. **కేఎన్ వాంఛూ నివేదిక ఆధారంగా భారత పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు చట్టం 1953ను రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించారు?**
1) 1953, సెప్టెంబర్ 10
2) 1953, సెప్టెంబర్ 14
3) 1953, సెప్టెంబర్ 24
4) 1953, సెప్టెంబర్ 30

23. **1953, డిసెంబర్ 22న ఏర్పాటు చేసిన రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌తో సంబంధం లేనివారు?**
1) పండిట్ హృదయనాథ్ కుంజ్రూ
2) కవలం మాధవ ఫణిక్కర్
3) జస్టిస్ మహ్మద్ ఫజల్ అలీ
4) జస్టిస్ సయ్యద్ ఫజల్ అలీ

24. **రాష్ట్రాల పునర్విభజన కమిషన్ 1955, సెప్టెంబర్ 30న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనని అంశం?**
1) మరాఠీ ప్రాంతాలను బొంబాయి రాష్ట్రంలో, కన్నడ ప్రాంతాలను మైసూర్ రాష్ట్రంలో కలపాలి
2) బీదర్ జిల్లాను, మునగాల పరగణా ప్రాంతాన్ని కలుపుతూ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి దానికి హైదరాబాద్ రాష్ట్రమని పేరు పెట్టాలి
3) 1961లో జరిగే సాధారణ ఎన్నికల తర్వాత ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీలో 2/3వ వంతు సభ్యులు విలీనాన్ని ఒప్పుకొంటే విశాలాంధ్రను ఏర్పాటు చేసుకోవచ్చు
4) సింగరేణి నుంచి బొగ్గును ఆంధ్ర ప్రాంతానికి తరలించి ఆంధ్ర ప్రాంత విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపవచ్చు

25. **ఫజల్ అలీ సిఫారసులను 'కమిషన్ వాదనంతా విశాలాంధ్రను బలపరిచేదిగాను, డిక్రీ మాత్రం ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా ఉంది' అని పేర్కొన్నవారు?**
1) కేవీ రంగారెడ్డి
2) మర్రి చెన్నారెడ్డి
3) తెన్నేటి విశ్వనాథం
4) అరిగె రామస్వామి

26. **రాష్ట్రాల పునర్విభజన కమిషన్ విశాలాంధ్రకు అనుకూలంగా చేసిన సిఫారసు?**
1) కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రాంతం వారికి రావాల్సిన వాటా కోస్తా ప్రాంతం వారికి ఉపయోగపడే ప్రమాదముంది
2) విద్యావంతులైన ఆంధ్ర ప్రాంతం వారు విశాలాంధ్రలో ఎక్కువ ఉద్యోగాలను పొందే అవకాశం ఉంది
3) విశాలాంధ్ర ఏర్పాటు వల్ల ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక సంక్షోభం సమస్యకు పరిష్కారం లభిస్తుంది
4) తెలంగాణలో ఎక్సైజ్ ద్వారా లభిస్తున్న అదనపు ఆదాయాన్ని ఆంధ్ర ప్రాంతం అభివృద్ధికి ఉపయోగించే ప్రమాదమున్నది

27. **విశాలాంధ్ర ఏర్పాటు దిశగా రెండు తెలుగు రాష్ట్రాల నాయకులతో 1956లో చర్చించిన హోంమంత్రి?**
1) సర్దార్ వల్లభాయ్ పటేల్
2) గోవింద వల్లభ్ పంత్
3) ఎంకే మీనన్
4) లాల్ బహదూర్ శాస్త్రి

28. **ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ఆధారమైన పెద్దమనుషుల ఒప్పందం ఎప్పుడు జరిగింది?**
1) 1956, ఫిబ్రవరి 12
2) 1956, ఫిబ్రవరి 20
3) 1956, మార్చి 12
4) 1956, మార్చి 20

29. **పెద్దమనుషుల ఒప్పందంపై సంతకం చేయని వారు?**
1) బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, జేవీ నర్సింహారావు
2) బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, ఎం సత్యనారాయణరావు, టంగుటూరి ప్రకాశం
3) బెజవాడ గోపాలరెడ్డి, బూర్గుల రామకృష్ణరావు, నీలం సంజీవరెడ్డి, జేవీ నర్సింగరావు
4) బూర్గుల రామకృష్ణారావు, అయ్యదేవర కాళేశ్వరరావు, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న

30. **స్టేట్‌మెంట్స్**
ఎ. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రూపొందించిన ముసాయిదా బిల్లులో నూతన రాష్ట్రానికి పేరు ఆంధ్ర తెలంగాణ అని ఉండాలని పేర్కొనగా జాయింట్ సెలెక్ట్ కమిటీ సభ్యుని సలహా మేరకు చివరకు ఆంధ్రప్రదేశ్ అని నిర్ణయించారు
బి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు బిల్లును రాష్ట్రపతి 1956, అక్టోబర్ 31న ఆమోదించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-3, | 4-4, |
| 5-1, | 6-2, | 7-2, | 8-4, |
| 9-3, | 10-2, | 11-1, | 12-4, |
| 13-3, | 14-4, | 15-3, | 16-1, |
| 17-2, | 18-2, | 19-3, | 20-4, |
| 21-1, | 22-2, | 23-3, | 24-3, |
| 25-3, | 26-3, | 27-2, | 28-2, |
| 29-3, | 30-1. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

